# అవార్డులు



రాత్రి ఎనిమిది గంటల వేళ అమావాస్య చీకటి. విద్యుత్ కోతపుణ్యమా అని వీధిదీపాలు వెలుగును విరజిమ్మడం మాని విశ్రాంతి తీసుకుంటున్నాయి.



"టక టక" తలుపు చప్పుడయింది.

తలుపు తెరిచి చూచాను. సహోపాధ్యాయులు బాబురావ్‌ను ఆశ్చర్యంగా చూస్తూ "రండి రండి" లోపలికి ఆహ్వానించాను. కుర్చీలో కూర్చున్నాక "ఏం ఇంతవేళపుడొచ్చారు" వచ్చిన పని చెప్పమన్నట్టుగా అతని వంక చూచాను.

"కాస్త పనుంది సార్ మీతో"

"చెప్పండి"

"రేపు హైదరాబాద్‌కు వెళుతున్నాను. ఓ నాలుగు ముక్కలు పేపర్లో రాసివ్వండి."

"హైదరాబాద్ వెళుతున్నారా? అక్కడేమి ఉపన్యాసం. కాస్త వివరంగా చెప్పండి."

"ఎల్లుండి నేను అవార్డు అందుకోబోతున్నాను. రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా, ఆ సందర్భాన్ని పురస్కరించుకొని జరిగే సభలో నన్ను

**- కె. రాజేశ్వరరావు**

13-10-95 ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక

ఉపన్యసించమంటే ఉపయోగపడుతుందని."

"మరి చెప్పరేమిటండీ 'కంగ్రాచ్యులేషన్స్' "

"థాంక్సండీ"

"అవార్డు పొందిన వైనం గురించి చెప్తారూ" అభ్యర్థనగా అడిగాను.

"మండల, జిల్లా విద్యాధికారుల సిఫారసులు తీసికొని హైదరాబాదు వెళ్ళాను. విద్యా సంచాలకులు నాకు తెలిసినాయనే. మన జిల్లావాడే. ఆయనతో కలిశాను. వారే నా పేరును ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాలో చేర్చారు."

"చాలా శ్రమ పడ్డారు. అవార్డుకింత తతంగముందన్నమాట"

"జెన్సార్, తనకు తానుగా అది మనల్ని వరిస్తుందనుకున్నారా, పలుకుబడి, చాకచక్యం, చొరవ లేకపోతే సాధ్యం కాదు. అందరూ మీకుమల్లేనే నీతి, నిజాయితీలను నమ్ముకొని కూచుంటే ఉన్నపళాన వచ్చి మనల్ని వరిస్తుందా. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న రీతిగా ఉండాలి. సరే అదటుంచి ఆ నాలుగు ముక్కలు రాసివ్వండి" ప్రాధేయపడ్డాడు.

"సరే" అని కాగితం తీసుకొని ఓ నాలుగు వాక్యాలు వ్రాసి యిచ్చాను. ఆయన ఓసారి చదువుకొని అర్థంకాని అక్షరాలూ వగైరాలు అడిగి, సందేహ నివృత్తి చేసికొని వెళ్ళాడు.

మా సంభాషణవంతా విన్న మా ఆవిడ వచ్చి "ఏమండీ, ఈయనగారు రోజూ స్కూలుకు లేట్ అంటుంటారు. హెడ్మాస్టరుగారు జవాబు పత్రాలు దిద్దమనీ, మార్కులు నమోదు చేయమనీ కేకలు వేస్తుంటారని చెపుతుం టారు. అలాంటి వీరికీ, ఎపుడే సభలో మాట్లాడాల్సి వచ్చినా మిమ్మాశయించి వ్రాయించుకుంటూ, స్వతహాగా నాలుగు వాక్యాలు చెప్పే యోగ్యతలేని వీరికి అవార్డు వచ్చిందంటే అవార్డులు యిచ్చేవారి నేమనాలో నాకు బోధపడటం లేదు."

"వారేం చేస్తారు. క్రింది ఉద్యోగులందించిన సమాచారం, సిఫారసుల ఆధా రంగా ఎంపిక చేస్తారు. ఏటా కొందరికి యివ్వటం ఆనవాయితీగదా. వాళ్ళకు తోచిన పేర్లను జాబితాలో చేరుస్తారు" వివరణ నిచ్చారు.

* * *

సంవత్సరం గడిచింది.

ఓ రోజు ఉదయాన యథాలాపంగా పేపర్ తిరగేస్తుంటే జిల్లాస్థాయి అవా ర్డుల కెంపికయిన ఉపాధ్యాయుల పేర్ల జాబితా చూచాను. నాకు తెలిసిన ఓ ఉపాధ్యాయిని పేరుంటం గమనించి మా ఆవిడకు చెప్పాను.

కాస్సేపటికి మా ఆవిడకు మెరపులా స్ఫురించిందేమో

"తెలిసిందండీ, ఆవిడగారి పొరుగిల్లే ఉప విద్యాశాఖాధికారిది. బహుశా వారే సిఫారసు చేసుంటారు" అని తానో నిజాన్ని కనుక్కున్నట్టుగా అంది.

"అలాగే అయివుండవచ్చు" అన్నాను నేను అనాసక్తంగా.

ఆనేళ సాయంకాలం మా ఆవిడతోపాటు బజారు కెళ్ళాను. అవార్డు పొంది నామె తారసపడింది. నమస్కరించింది.

"శుభాకాంక్షలండీ, మీకు జిల్లాస్థాయి అవార్డు వచ్చిందట కదూ"

"థాంక్సండీ"

మరలా ఆవిడే అంది.

"సార్ మీరేమనుకోకుండా మీ టీచింగ్ నోట్సు, క్విజ్ ప్రోగ్రాముల పుస్తకము యివ్వండి సార్. వ్రాసుకొని యిస్తాను. దగ్గర్లో మా స్కూల్ ఇన్‌స్పెక్షన్ జరుగుతుందట" అని ప్రాధేయపూర్వకంగా అడిగింది.

"సరేలెండి. రేపు పంపిస్తాను."

ముందుకు కదలబోయాను. మా ఆవిడ ఆమెతో అంటున్న మాటలు నా చెవినిబడ్డాయి.

"మీరు అవన్నీ రాయకపోయినా అవార్డుకు ఎంపిక ఎలా అయ్యారు?"

# ఈ వారం అబద్ధాలు

● "పీపుల్స్ వార్ నక్సలైట్లు హింసను వీడి పూర్తిగా అహింసావా దులయ్యారు. విషేధాన్ని శాశ్వతంగా ఎత్తివేయాలి"

మాజీ ముఖ్యమంత్రి
ఎన్.టి. రామారావు
సేకరణ: ఎ.కె. జిలానీ
బనగానిపల్లె, కర్నూలు జిల్లా
('ఈనాడు' 23-9-'95)

● "రానున్న పార్లమెంటు ఎన్నికల్లో, ఎన్.టి. రామారావు నాయక త్వంలోని 'తెలుగుదేశం' పార్టీ 35 సీట్లు గెల్చుకుంటుంది"


గాలి ముద్దుకృష్ణమనాయుడు
సేకరణ: పి. అలిమేలు
('ఆంధ్రజ్యోతి' తిరుపతి ఎడిషన్ 29-9-'95)
కాణిపాకం, చిత్తూరుజిల్లా

● "ప్రస్తుతం రాజకీయాలలోనికి వచ్చే ఉద్దేశం నాకు లేదు"

సినీ నటుడు రజనీకాంత్
సేకరణ: పి. రమానాయర్
వడపళని, మద్రాసు
('ఆంధ్రప్రభ' 28-9-'95)

● "నేను హోం మంత్రిగా వున్నప్పుడు పోలీసులవల్ల ఎవరైనా మర ణిస్తే, సంబంధిత స్టేషన్ అధికారిని సస్పెండ్ చేశాను"

రాష్ట్ర మాజీ హోంమంత్రి
ఇంద్రారెడ్డి
సేకరణ: వై. యాదగిరి, భువనగిరి
('ఆంధ్రభూమి' 28-9-'95)




## అద్దెకో స్త్రీ

సంతానం లేని జపాన్ దంపతులు అమె రికన్ స్త్రీ కోసం వరుసలు తీస్తూ క్యూలో నుంచుంటున్నారు. అమెరికన్ మహిళ గర్భం లోంచి ఉదయించే తమ శిశువుకోసం జపాన్ దంపతులు 50 వేలడాలర్లు ఖర్చు పెట్టడానికి కూడా సిద్ధపడుతున్నారట! జపాన్ స్త్రీకి పిల్లలు పుట్టరని తెలిస్తే భర్త వీర్యంతో అద్దెకు తీసుకున్న అమెరికన్ స్త్రీ అండాన్ని చేర్చి (వకీలు ఫీజుతో సహా ముట్ట చెబ్తూ) సంతానాన్ని పొందుతు న్నారు.

\- గోపిశ్రీ

నిర్మోహమాటంగా అంది.

ఆమె ముఖం చిన్నబుచ్చుకుని ఏదో గొణుక్కుంటూ వెళ్ళడం గమనించాను.

"ఏం అవార్డులో ఏమోనండీ, ప్రతిభ, నైపుణ్యం, విజాయితీలను గుర్తించే దెవరండీ. ప్రభుత్వం ఎలా ఉందంటే ఎద్దీనిందంటే గాడికి కట్టివేయండి అనే విధంగా ప్రవర్తిస్తోందండీ" తీవ్రంగా దుయ్యబట్టింది.

"మనమేమనుకుంటే ఏం లాభం. సమాజం మారాలి. అందరిలో నీతి విజాయితీలు పెరగాలి, స్వార్థం, బంధుప్రీతి, ప్రాంతీయాభిమానం నశించాలి. అంతవరకు మనమాశించిన మార్పు రాదు."

మరో ఏడాది కాలచక్రంలో తిరిగింది.

ఈసారి మరో వింత కనబడింది. నాకు తెలిసిన పంతులుగార్ని అవార్డు వరించింది. పేపర్లో ఆయన పేరు చూడగానే గతం తాలూకు సంఘటన మనో నేత్రం ముందు ప్రత్యక్షమైంది.

ఓ రోజు వీథిలో ఎదురైన పంతులు నాకు నమస్కరించి "కొద్ది రోజుల్లో విద్యాశాఖాధికారి మా పాఠశాలను తనిఖీ చేయబోతున్నాడు. దయయుంచి మీ టీచింగ్ నోట్సు యివ్వండి. వ్రాసుకొని యిస్తాను" బ్రతిమాలినట్లడిగాడు.

"అలాగే యిస్తాను" అన్నాను.

తనే మర్రోజు వచ్చి తీసుకెళ్ళాడు.

ఆ పాఠశాల తనిఖీ చేసే విద్యాశాఖాధికారి తనకు సహాయకులుగా కొద్ది మంది సీనియర్లను నియమించినట్లు ఉత్తర్వులు పంపారు. నా పేరు కూడా అందులో ఉంది.

తనిఖీకి వెళ్ళాను. నాకు కేటాయించిన క్లాసుకు వెళ్ళాను. అది నా టీచింగ్ నోట్సు యిప్పించుకున్న పంతులుగారిదే. వారు పాఠ్యబోధన ఆరంభించారు. నేను తనిఖీకై కేటాయించిన ఫారం నింపడానికి సమాయత్తమయ్యాను. అందులో కాలమ్స్ ఒక్కొక్కటే నింపుతూ "టీచింగ్ నోట్సు వ్రాసారా!" అనే ప్రశ్నకు జవాబు వ్రాయాల్సి వచ్చి పుస్తకం అడిగాను. వారిచ్చిన పుస్తకం చూసి అవాక్కయిపోయాను. నాకళ్ళే నన్ను మోసగిస్తున్నాయా అనిపించింది. నా టీచింగ్ నోట్సుకే అట్టవేసి తన పేరు రాసుకుని చూపించాడా ప్రబుద్ధుడు. కాస్సేపు ఏమీ తోచక ఊరకుండిపోయాను.

తనిఖీ అనంతరం సమీక్షా సమావేశం ఏర్పాటయింది. ప్రతియొక్కరూ తాము గమనించిన అంశాలు, సవరణలు తెలియజేయాలి. అందరిలాగానే నేనూ కట్టె విరగకుండా పాము చావకుండా ఉండే విధంగా అంటే మధ్యే మార్గంగా సూచనలిచ్చాను.

మా స్కూలుకు వెళ్ళాక మా హెడ్మాష్టరుగారు మా పాఠశాల తనిఖీ ఉంటుందని తెలియజేశారు. నా టీచింగ్ నోట్సు యిప్పించుకొనేందుకు పంతులుగారింటికి వెళ్ళాను.

నన్ను చూడగానే తడబడ్డాడు. తేలుకుట్టిన దొంగలా అడక్కముందే పుస్తకం తెచ్చి నాకిచ్చాడు. చటుక్కున నా రెండు చేతులూ పట్టుకుని "ఏమనుకోకండి మేస్టారూ!ఆ రోజు మీ టీచింగ్ మీకే చూపించాల్సొస్తుందని కల్లోకూడా తల చలేదు. రాసుకోడానికి వీల్లేక అలా చేయాల్సొచ్చింది. అన్యథా భావించకండి" అంటూ వేడుకున్నాడు.

"దానిదేముంది లెండి" అని పుస్తకం తీసుకుని చరచరా వచ్చేశాను.

"ఏమండీ, ఏదో ఊహాలోకాల్లో విహరిస్తున్నట్టున్నారు. లేవండి. టైమవుతోంది. స్కూలుకు పోరా ఏమిటి" అనే హెచ్చరికతో గతం నుండి వర్తమానంలోకి పడ్డాను.

"నా టీచింగ్ నోట్సునే నాకు తనిఖీలో చూపించాడన్నానే ఆయనకూ అవార్డొచ్చింది."

"అవార్డులను గురించి ఆలోచించడం మానండి. మనం ఎంత తలలు బద్దలు కొట్టుకుంటే మాత్రం ఏం ప్రయోజనం చెప్పండి" అని మా ఆవిడ వారించింది. ◆

## గత వారం చిలిపి ప్రశ్న

* "బట్టతల 'మగ'వారికే ఎందుకు వస్తుంది?!"

బహుమతి పొందిన జవాబు

భార్యకు 'అద్దం'లా పనికొస్తుందని!

– కోరుకొండ సూర్యకుమారి

86–7–7; తిలక్‌రోడ్డు రాజమండ్రి–533 103

* దువ్వెనతో పనిలేకుండా – జీవితానుభవంతో మురిసిపోవడానికి

– వి.పట్టాభిరామయ్య, మొవ్వ

* 'అదనపు' 'అర్హత'లకు చిహ్నంగా

– వూడి రాజేశ్వరరావు, ప్రగడవుట్టుగ

* భార్యకు జుత్తు అందకుండా భర్తకు దేవుడిచ్చిన వరం

– సోమేశ్వరశర్మ, పాలంగి

* లేడీస్ ముందు పదేపదే తలదువ్వుతూ పోజు ఇస్తారు కనుక!

– జి.శ్రీమబాబు, చిలకలూరిపేట

* అర్థం పర్థంలేని ఆలోచనలతో జుట్టు పీక్కుంటారు కాబట్టి

– ఎం.వి.కుమార్, పణిదం

* ఆడవారికి కూడా బట్టతల వుంటే మనుషులలో ఆడ, మగ తేడా గుర్తించడం కష్టం గనుక.

– లొట్లపల్లి కోటయ్య, నల్లగొండ

* తన జుట్టు 'ఆడ'దానికి చిక్కకూడదనే 'మగ'వాడి సంకల్పం మూలంగా!

– మలన, హైదరాబాద్

* లైఫ్ పార్ట్‌నర్ మెప్పు పొందడం ఎలా? అన్న అంశంపై ఆలోచన చేసి చేసి!

– జిలానీ, బనగానపల్లె

* ఆడవారికి వస్తే లోకంలో 'కొబ్బరి నూనె' ఎలా సేల్ అవుతుంది మరి!

–చింతపల్లి బ్రదర్స్, ముక్తిమాతలపాడు

* ఊడిన వెంట్రుకలిన్నీ మాజీ ప్రియురాళ్ళు కాబట్టి

– పిల్లలమర్రి కృష్ణ, చిట్యాల

* 'పడుచుపిల్ల'ల వెంట పడకుండా – టి.వి.ఎస్.రామకృష్ణ, ముక్తిమాతలపాడు

* 'మొట్టి'కాయలు తినేది వాళ్ళేగా మరి.

– జి.విజయకుమార్ యాదవ్, కొత్తగూడెం

* 'వారి' గురించి అతిగా ఆలోచించడం వల్ల!

– గున్నాల పాండురంగం, సదాశివపేట

* గయ్యాళి భార్య వలన! – కె.వెంకటరాజు, చంద్రవరం

* బట్టలతో నిండుగా వున్నారని నగ్నత పైకెక్కుతుంది

– సూర్యనారాయణ, కాకినాడ

## ఈ వారం చిలిపి ప్రశ్న

బెస్ట్ ఆఫ్ లక్ అంటే...?

పంపినవారు:

నలువకొలను ప్రసాద్ బాబు బి.ఎ. బి.ఇడి. జడ్.పి.పి.హెచ్. స్కూల్

కొలిమిగుండ్ల (పోస్టు)–518 123 కర్నూలు జిల్లా